
TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 244 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ బుధవారం.01.04.2026 పేజీలు : 8, వెల:రూ.2.00

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD




# పోలీస్ అక్క(నారిశక్తి) లతో జిల్లా ఎస్పీ సంబరాలు

## పోలీస్ అక్క నారిశక్తి) లను ఘనంగా సత్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,




మాట్లాడుతున్న నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల



అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగుతున్న "పోలీస్ అక్క" (నారిశక్తి) కార్యక్రమానికి జాతీయ స్థాయిలో ప్రతిష్ఠాత్మకమైన స్కోచ్ అవార్డు లభించిన సందర్భంగా ఈ రోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీసు అక్క సంబరాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, హాజరై, పోలీస్ అక్క(నారి శక్తులతో ) కలిసి సంబరాల్లో పాల్గొని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అందరు పోలీసు అక్క(నారిశక్తి)లకి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పోలీస్ అక్కలు తమ అనుభవాలను సంతోషంగా వ్యక్త పరుచుకున్నారు. ఆ తర్వాత కేక్ కట్ చేసి ఒకరికొకరు ఆనందాన్ని పంచుకున్నారు. పోలీస్ అక్క(నారిశక్తి) కార్యక్రమం మహిళా పోలీస్ అధికారుల ఆధ్వర్యంలో నడిచే కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం. ఇందులో భాగంగా బాలికలకు గుడ్ టచ్ -- బ్యాడ్ టచ్, మహిళల భద్రత, సైబర్ సెక్యూరిటీ, ూజూూ చట్టం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. గ్రామాల్లో పెట్రోలింగ్, డయల్-100 ద్వారా అత్యవసర సేవలు అందిస్తూ మహిళలకు తక్షణ సహాయం చేస్తున్నారు. పోలీస్ అక్కలు ఖ+దీఎ పాఠశాలల్లో నెలకు ఒకసారి రాత్రి బస చేసి విద్యార్థినుల సమస్యలు విని, కౌన్సిలింగ్ అందిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 7,000 మంది విద్యార్థినులు, మహిళలు నేరుగా లాభపడి, తమ సమస్యలను భయపడకుండా చెప్పుకునే నమ్మకం పెరిగింది.మహిళల భద్రత, అవగాహన, సాధికారత కోసం ఈ కార్యక్రమం సమర్ధవంతంగా పనిచేస్తూ సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడుతోంది. ఈ సందర్భంగా పోలీస్ అక్క(నారి శక్తులు) జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ,తమ సేవా అనుభవాలను పంచుకుంటూ, సమాజంలో మహిళలకు అండగా నిలవడం తమ బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. మహిళల భద్రత, అవగాహన, సాధికారత కోసం పోలీస్ అక్క కార్యక్రమం మరింత ప్రభావవంతంగా కొనసాగుతుందని అన్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, మాట్లాడుతూ... నిర్మల్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న "పోలీస్ అక్క"(నారి శక్తి) కార్యక్రమంలో భాగస్వాములైన మహిళా పోలీస్ సిబ్బందిని లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల అభినందించారు. మీ కృషి, నిబద్ధత వల్లే ఈరోజు ఈ కార్యక్రమం జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది ూఖూజఎ అవార్డు అందుకున్నామని తెలిపారు. విద్యార్థినులు భయపడకుండా తమ సమస్యలను పంచుకునే వాతావరణం ఏర్పడడం ఈ కార్యక్రమ విజయంగా పేర్కొన్నారు. ఈ అవార్డు గౌరవంతో పాటు బాధ్యతను కూడా పెంచిందని, ఇకపై మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రతి బాలికకు భద్రత, నమ్మకం కల్పించడమే నిర్మల్ జిల్లా ప్రతి పోలీస్ అక్క(నారిశక్తి)ల లక్ష్యమని లిజిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, తెలిపారు.

# మత్తు వ్యసనాల నుండి విముక్తి కల్పించడమే లక్ష్యం.

మత్తు పదార్థాల బానిసల చికిత్సకు ఏర్పాటు చేసిన డి-అడిక్షన్ కేంద్రం పరిశీలన

గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు బానిసైన వారికి ప్రత్యేక చికిత్స అందిస్తున్న డవ్ (డి-అడిక్షన్) కేంద్రం.

చికిత్సా విధానాలు, సదుపాయాలను పరిశీలించిన జిల్లా ఎస్పీ.

జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ జిల్లాలో మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టడం తో పాటు, వాటికి బానిసైన వ్యక్తులను సాధారణ జీవితంలోకి తీసుకురావడం లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ చర్యలు కొనసాగిస్తోంది. ఈ క్రమంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ స్థానిక రిమ్స్ ప్రాంగణంలో గల డవ్ డి-అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించి అక్కడ అందిస్తున్న చికిత్సా విధానాలు, సౌకర్యాలను పరిశీలించారు. గంజాయి, మద్యం వంటి మత్తు పదార్థాలకు అలవాటు పడిన వ్యక్తులకు వైద్య సలహాలు, కౌన్సెలింగ్ ద్వారా చికిత్స అందిస్తూ వారిని ఆరోగ్యవంతమైన జీవన విధానంలోకి తీసుకురావడంపై దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. సమాజంలో మత్తు పదార్థాల వినియోగం వల్ల కుటుంబాలు, యువత తీవ్రంగా ప్రభావితమవుతున్నందున ప్రతి ఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలకు బానిసైన వ్యక్తులను దూరం చేయడానికి కుటుంబ సభ్యులు, సమాజం సహకారం అవసరమని, అలాంటి వారిని డి-అడిక్షన్ కేంద్రాలకు తీసుకువచ్చి చికిత్స చేయించాలన్నారు. జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, పట్టణ సీఐలు కె నాగరాజు, కె స్వామి, సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ కులముల నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మార్చి 31, 2026: జిల్లాలోని షెడ్యూల్ కులమునకు చెందిన నిరుద్యోగ యువతీ యువకులకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి ఆర్థిక పురోగతి పెంపొందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. 2 వీలర్ ను 90 శాతం రాయితీ, 10 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 1 లక్ష రూపాయలతో 180 యూనిట్లు, ఈ. వి. త్రిచక్ర వాహనం (సరుకు రవాణా/ప్రయాణికుల రవాణా) ను 70 శాతం రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయలతో 89 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంప్ కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం ను 100 శాతం కార్పొరేషన్ రాయితీ కల్పించి సగటు యూనిట్ ధర 3 లక్షల రూపాయల నుండి 7 లక్షల రూపాయల వరకు 19 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. పశు సంవర్ధక పథకాలలో 70 శాతం కార్పొరేషన్ రాయితీ, 30 శాతం బ్యాంకు రుణం కల్పించి సగటు యూనిట్ ధర 2 లక్షల 40 వేల రూపాయలతో 96 యూనిట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. శిక్షణ కార్యక్రమాలలో భాగంగా నిరుద్యోగ యువతీ యువకులకు తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ / టామ్ కామ్/ ప్రధానమంత్రి అజయ్ పథకాల క్రింద జాతీయస్థాయి శిక్షణ సంస్థల ద్వారా వేతన ఉపాధి కొరకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులు తమ ఆధార్ కార్డు, రేషన్ కార్డు/ఆహార భద్రత కార్డు, కుల ధ్రువీకరణహాపత్రం (తెలంగాణ ఏర్పడిన తర్వాత), ఆదాయ ధ్రువీకరణ పత్రం (మీ సేవ ద్వారా జారీ, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1 లక్ష 50 వేల రూపాయలు, పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయలకు లోబడి), వ్యవసాయేతర పథకాలకు అభ్యర్థుల వయసు 21-50 సం.లు, వ్యవసాయ పథకాలకు 21-60 సం.లు ఉండాలని తెలిపారు. శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్ (రవాణా రంగ పథకాలకు), షెడ్యూల్డ్ కులాల పారిశ్రామికవేత్తలు/ గిగ్ వర్కర్లకు ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, పట్టాదారు పాసు పుస్తకం (సోలార్ పంపు సెట్ కోసం కనీసం 2 ఎకరాల భూమి అవసరం), బోరు బావి, నీటి లభ్యతను నిర్ధారిస్తూ గ్రామ కార్యదర్శి నుండి ధ్రువీకరణ పత్రం సమర్పించాలని, సదరం సర్టిఫికెట్ (దివ్యాంగుల కొరకు), పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలని తెలిపారు. పాడి పశువుల పథకం కొరకు పశుగ్రాసం పెంచడానికి కనీసం 10 గుంటల సాగునీటి సౌకర్యం ఉన్న సొంత/కౌలు భూమి కలిగిన షెడ్యూల్డ్ కులముల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అర్హత కలిగిన అభ్యర్థులు ఏప్రిల్ 8వ తేదీ లోగా ాదీవీమీ పోర్టల్ లో తమ వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ లో అప్ లోడ్ చేసిన దరఖాస్తులను డౌన్ లోడ్ చేసుకొని సరైన ధ్రువపత్రాలు జత చేసి సంబంధిత మండలం/మున్సిపాలిటీ కార్యాలయాలలో సమర్పించాలని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# కాళేశ్వరంపై కాంగ్రెస్ పగ



హైదరాబాద్ అమృత్ తెలంగాణ:కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ ప్రభుత్వం పగబట్టిందని బీఆర్ఎస్ఎల్పీ ఉపనేత, మాజీమంత్రి టి హరీశ్‌రావు అన్నారు. మంగళవారం హైదరాబాద్‌లోని అసెంబ్లీ మీడియా హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం పేరుతో రైతులకు శిక్ష వేస్తున్నారని చెప్పారు. బీఆర్ఎస్ పార్టీ, కేసీఆర్ మీద ద్వేషం ఉంటే తమకు శిక్ష వేయాలనీ, రైతుల పొట్ట కొట్టొద్దని కోరారు. తక్షణమే నిధులను విడుదల చేసి కాలువలకు నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కాళేశ్వరంపై చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఆయన వ్యాఖ్యలు రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్న భాషలాగే ఉన్నాయనీ, బీఆర్ఎస్‌పై బురదజల్లేందుకు కాంగ్రెస్, బీజేపీల ఫెవికాల్ బంధం బయటపడిందని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టులో రూ.90 వేల కోట్లు, రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయని పార్లమెంట్ సాక్షిగా కేంద్ర మంత్రి ఎలా మాట్లాడటం తీవ్ర అభ్యంతరకరమని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు అన్ని రకాల అనుమతులిచ్చింది కేంద్ర ప్రభుత్వమేనని చెప్పారు. కేంద్రం ప్రవేశపెట్టిన ఎకనామిక్ సర్వే ఆఫ్ ఇండియా నివేదిక ప్రకారం 2014లో తెలంగాణలో 1.31 కోట్ల ఎకకరాల్లో ఉన్న సాగు విస్తీర్ణం 2023 నాటికి 2.2 కోట్ల ఎకరాలకు పెరిగిందని వివరించారు. భువనగిరి జిల్లాలో ఆలేరు, భువనగిరి ఎమ్మెల్యేలు కాలువలకు వెళ్లి నీళ్లు వదులుతున్నారనీ,అవి కాళేశ్వరం నీళు కావా?అని ప్రశ్నించారు. గంధమల్ల ప్రాజెక్టుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారనీ, అది కాళేశ్వరంలో భాగం కాదా? అని అడిగారు. హైదరాబాద్‌కు తాగునీటి కోసం మూసీ పక్కనుంచి 20 టీఎంసీల నీళ్లు తేవడం కోసం రూ.ఎనిమిది వేల కోట్లతో కాలువలు తవ్వుతున్నారనీ, మల్లన్న సాగర్ నుంచి ఆ నీళ్లు ఎలా వస్తున్నాయని ప్రశ్నించారు. భువనగిరి, చొప్పదండి, జగిత్యాల, సిద్ధిపేట, దుబ్బాక, గజ్వేల్, మెదక్, నర్సాపూర్ వెళ్లి సాగునీటిని, పంటలను చూద్దామనీ, నీళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయో రైతులను అడుగుదామని కేంద్ర మంత్రులు సీఆర్ పాటిల్, కిషన్‌రెడ్డి, బండి సంజరుతోపాటు కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. రూ.50 కోట్లు విడుదల చేస్తే కొత్తగా రెండు లక్షల ఎకరాల ఆయకట్టు సాగులోకి వస్తుంద న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిధులివ్వకుండా పగబట్టిందని విమర్శించారు.

తూతూమంత్రంగా అసెంబ్లీ

దిశా నిర్దేశం లేకుండా తూతూమంత్రంగా అసెంబ్లీ సమావేశాలు ముగిశాయని హరీశ్‌రావు అన్నారు. ఆరు గ్యారెంటీలపై స్పష్టత కరువైందని చెప్పారు. ప్రజా సమస్యలపై చర్చకు పారిపోయి, కేరళ ఎన్నికల కోసం అసెంబ్లీని అర్ధాంతరంగా ముగించారని విమర్శించారు.

# టీవీకే అధినేతపై కేసు నమోదు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: తమిళగ వెట్రి కళగం (టీవీకే) పార్టీ చీఫ్ విజయ్‌కు ఎన్నికల సంఘం షాకిచ్చింది. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినందుకు విజయ్‌పై ఈసీ కేసు నమోదు చేసింది. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లంఘించినందుకు పెరావల్లూర్ పోలీస్ స్టేషన్‌లో విజయ్‌పై కేసు నమోదైంది. ఒక పబ్లిక్ మీటింగ్ సందర్భంగా రూల్స్ అతిక్రమించినందుకుగాను, ఫ్లయింగ్ స్క్వాడ్ ఆఫీసర్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు విజయ్‌పై కేసు రిజిస్టర్ చేసినట్లు తెలుస్తోంది. తమిళనాడులో ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న సంగతి తెలిసిందే. ఇక, విజయ్ ఇప్పటికే తన ఆస్తులకు సంబంధించిన అఫిడవిట్ సమర్పించారు. తనకు రూ.603 కోట్ల స్థిర, చర ఆస్తులున్నట్లు వెల్లడించారు. ఈ ఎన్నికల్లో విజయ్ పార్టీ టీవీకే ఒంటరిగానే పోటీ చేస్తోంది. అన్ని స్థానాలకు ఆయన అభ్యర్థుల్ని ప్రకటించారు. తమిళనాడులోనే కాకుండా, పుదుచ్చేరికి కూడా అభ్యర్థుల జాబితాను ప్రకటించారు.


# ప్రజా పాలన ప్రతిబింబించేలా గ్రామసభలు: డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

## జూన్ 2 నుంచి 'ఇందిరమ్మ జీవిత బీమా' అమలు

## ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలి

## కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో ఉప ముఖ్యమంత్రి ఆదేశం



వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్లకు సూచనలు ఇస్తున్న ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతిబింబించేలా గ్రామసభలను నిర్వహించాలని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ నుంచి 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం' అమలుపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావుతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్య మంత్రి

మాట్లాడుతూ.. జూన్ 2 నుంచి ప్రతిష్టాత్మకమైన 'ఇందిరమ్మ జీవిత బీమా' పథకాన్ని ప్రారంభించనున్నట్లు ప్రకటించారు.

గ్రామసభలే ప్రజా వేదికలు

రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే గ్రామసభల్లో ప్రజలకు అందించే సమాచారం ఏకరూపంగా ఉండాలని, ప్రభుత్వ ఉద్దేశం వివరించడంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ సభలను ముఖ్యమంత్రి సందేశంతో ప్రారంభించి, వార్డు సభ్యుల నుంచి ఎంపీలు, మంత్రుల వరకు అందరినీ భాగస్వాములను చేయాలని సూచించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీ, గిరిజన రైతులకు ఉచిత పంపు సెట్ల వంటి పథకాల లబ్ధిదారుల వివరాలను గ్రామాల్లో చదివి వినిపించాలని, లబ్ధిదారుల అనుభవాలను ప్రజలతో పంచుకోవాలని చెప్పారు.

విద్యా, ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి

ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు లేదా రాగిజావ అందించేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ప్రజలకు వివరించాలని భట్టి విక్రమార్క తెలిపారు. సాంస్కృతిక శాఖ కళాకారుల ద్వారా ప్రభుత్వ పథకాలపై గ్రామాల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ప్రజల్లో ప్రభుత్వంపై భరోసా కల్పించేలా అధికారులు క్షేత్రస్థాయిలో పనిచేయాలని ఆదేశించారు. గ్రామ అభివృద్ధి కోసం ప్రభుత్వం విడుదల చేసిన నిధులను సద్వినియోగం చేయాలని, ప్రగతి ప్రణాళిక అమలును కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్త సభలు: సీఎస్ రామకృష్ణారావు

అనంతరం సీఎస్ రామకృష్ణారావు మాట్లాడుతూ.. మార్చి 6 నుంచి 15 వరకు నిర్వహించిన పెండింగ్ ఫైళ్ల పరిష్కారం, పారిశుద్ధ్య కార్యక్రమాలకు విశేష స్పందన లభించిందని, అదే స్ఫూర్తితో ఏప్రిల్ 2న రాష్ట్రవ్యాప్తంగా గ్రామసభలు నిర్వహించాలని కలెక్టర్లను ఆదేశించారు. గ్రామసభలతో పాటు మున్సిపాలిటీల్లో వార్డు సభలు కూడా నిర్వహించి, ప్రజల నుంచి వచ్చే అభిప్రాయాలను రికార్డు చేయాలన్నారు. సాగులో నూతన పద్ధతులు, పంట మార్పిడి, ఆర్గానిక్ ఫార్మింగ్‌పై రైతులకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, అదనపు కలెక్టర్ రాజేశ్వర్, ఐటీడీఏ పీఓ యువరాజ్ మర్మటె, డీఆర్డీఏ పీడీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అభివృద్ధికి పెద్దపీట: రూ. 158 కోట్లతో ఆదిలాబాద్ మున్సిపల్ బడ్జెట్ ప్రతిపాదనలు



సమావేశంలో మాట్లాడుతున్న అదిలాబాద్ మున్సిపల్ చైర్మన్ బండారి అనూష సతీష్



సమావేశానికి హాజరైన కౌన్సిలర్



మున్సిపల్ కౌన్సిల్ మీటింగ్ లో మాట్లాడుతున్న విద్యానగర్ కౌన్సిలర్ కలాల శ్రీనివాస్



మున్సిపల్ సమావేశంలో మాట్లాడుతున్న నరేష్ కుమార్ కౌన్సిలర్ దృశ్యం

అమృత తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో 2026–27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్ సమావేశాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష తో కలిసి ఆయన నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆదాయ వ్యయాలపై సుదీర్ఘంగా చర్చించి, మొత్తం రూ. 157.97 కోట్లతో (సుమారు రూ. 158 కోట్లు) అంచనా ఆదాయ వ్యయాలకు కౌన్సిల్ ఆమోదంతో ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు.

ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ, మున్సిపాలిటీ పురోభివృద్ధిలో బడ్జెట్ అత్యంత కీలకమని, గత ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంతవరకు చేరుకున్నామో సమీక్షించుకుంటూ, కొత్త సంవత్సరానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. మున్సిపాలిటీ ఆదాయ వనరులను పెంచుకోవడంతో పాటు, అనవసర ఖర్చులను తగ్గించుకోవాలని కలెక్టర్ సూచించారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధి దీపాల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అమృత్ పథకం కాలపరిమితిని మరో ఏడాది పొడిగించినట్లు, దీని ద్వారా పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ, మంచినీటి పనులను పూర్తి చేస్తామని తెలిపారు. పారిశుధ్య నిర్వహణలో భాగంగా కార్మికుల జీతాలు, వాహనాల నిర్వహణ కోసం బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించినట్లు వివరించారు. గ్రీన్ బడ్జెట్ కింద మున్సిపల్ చట్టం ప్రకారం 10% నిధులను పచ్చదనం పెంచడానికి కేటాయించడం జరిగిందన్నారు. ప్రభుత్వ గ్రాంట్లు, మున్సిపల్ సొంత ఆదాయం మధ్య సమతుల్యత పాటిస్తూ పారదర్శకమైన బడ్జెట్‌ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. కౌన్సిల్ సభ్యులు బడ్జెట్ అంశాలపై చర్చించి, వార్డుల్లోని సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక అమలులో వార్డు కౌన్సిలర్లు చురుకైన పాత్ర పోషించాలని, జిల్లా యంత్రాంగం తరపున మున్సిపాలిటీకి పూర్తి సహకారం ఉ ంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ, వార్డుల వారీగా వెనుకబడిన ప్రాంతాలు, విలీన గ్రామాల్లో అభివృద్ధి పనుల కోసం బడ్జెట్ లో ప్రత్యేకంగా నిధులు కేటాయించినట్లు తెలిపారు. కొత్తగా విలీనమైన ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు స్మశాన వాటికల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వనున్నామని, మున్సిపాలిటీకి వచ్చే ఆదాయ వనరులైన ఆస్తి పన్ను, నల్లా పన్ను ఖాళీ స్థలాల పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. అందరి సహకారంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి చేసుకుందామని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రాజు, వైస్ చైర్మన్ రోహిత్, వార్డుల కౌన్సిలర్లు, మున్సిపల్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పదవి విరమణ మహోత్సవానికి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన ఆడే రమేష్ (టీచర్) పదవి విరమణ సందర్భంగా ఆయన నివాసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ ఆడే రమేష్ గారిని శాలువాతో సన్మానించి, వారి సేవలను ప్రశంసిస్తూ శు భాకాంక్షలు తెలిపారు ఆయన వెంట నాయకులు ఉన్నారులి

# చాందా-టి గ్రామంలో 'సాయి వినాయక ఇండస్ట్రీస్' ప్రారంభం

## PMEGP పథకం కింద యూనిట్‌ను ప్రారంభించిన కలెక్టర్ రాజర్షి షా





అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ ఆదిలాబాద్ గ్రామీణ మండలం చాందా–టి గ్రామంలో ప్రధాన మంత్రి ఉపాధి సృష్టి కార్యక్రమం (PMEGP) కింద ఏర్పాటు చేసిన 'సాయి వినాయక ఇండస్ట్రీస్' యూనిట్‌ను మంగళవారం జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. రిబ్బన్ కత్తిరించి పరిశ్రమను అధికారికంగా ప్రారంభించారు. పారిశ్రామికవేత్త రాజ్ కుమార్ ఆధ్వర్యంలో స్థాపించబడిన ఈ యూనిట్‌కు తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రామ్‌నగర్ శాఖ ఆర్థిక సహాయం అందించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువత స్వయం ఉపాధి వైపు అడుగులు వేయాలని సూచించారు. PMEGP వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలు గ్రామీణ ప్రాంతాల్లో ఉ పాధి అవకాశాలను విస్తరించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. యువత ఈ పథకాలను సద్వినియోగం చేసుకుని పారిశ్రామిక రంగంలో ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీజీబీ బ్రాంచ్ మేనేజర్ మధుసుధన్, సీనియర్ మేనేజర్అరుణ్ కుమార్, ఇతర బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# నేరడిగొండ న్యూస్:38 సంవత్సరాల మీ సుదీర్ఘ విద్య ప్రస్థానంలో మీరు అక్షర జ్యోతులు వెలిగించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తులకు బంగారు బాటలు వేశారు




అమృత్ తెలంగాణ– బోథ్ నేరడిగొండ న్యూస్:38 సంవత్సరాల మీ సుదీర్ఘ విద్య ప్రస్థానంలో మీరు అక్షర జ్యోతులు వెలిగించి ఎందరో విద్యార్థుల భవిష్యత్తులకు బంగారు బాటలు వేశారు మీరు అందించిన సేవలు కేవలం ఒక వృత్తిగా కాకుండా ఒక పవిత్ర యజ్ఞంలో సాగాయి నిరంతర అంకిత భావం గిరిజన సంక్షేమ శాఖలో మీరు చూపిన అంకిత భావం కష్టపడే తత్వం మా అందరికీ ఆదర్శం మార్గదర్శకత్వం కుంటాల( కే)ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో మీ క్రమశిక్షణ విలువతో కూడిన బోధన విద్యార్థుల మనసుల్లో చేరగాని ముద్ర వేశారు. శ్రీ జాదవ్ అంబారావు ( పీ,జీ ప్రధానోపాధ్యాయుడు ) వీధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించి నేడు 31– 3– 2026 ఉద్యోగ విరమణ పొందుతున్న సందర్భంగా అంబారావు ఇవే మా హార్దిక శుభాకాంక్షలు,మీరు ప్రేమ మరియు ఆప్యాయత తోటి ఉపాధ్యాయుల పట్ల మీరు చూపిన సహకారం విద్యార్థుల పట్ల మీ ఉత్సవం మరువలేము మీ శేష జీవితం సంపూర్ణ ఆరోగ్యంతో సుఖశాంతులతో ఆనందమయంగా గడపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ మీ సేవలకు మా హృదయపూర్వక అభినందనలు

శి10:39 జూఎ, 31/03/2026రి ంఱఅస్త్రఱనఱ ఖఎతీబ్స్త్ర: జాదవ్ అంబరావు పి జి హెచ్ ఎం ఆశ్రమ పాఠశాల

# పదవి విరమణ మహోత్సవానికి హాజరైన బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ నేరడిగొండ మండలంలోని బొందిడి గ్రామానికి చెందిన ఆడే రమేష్ (టీచర్) పదవి విరమణ సందర్భంగా ఆయన నివాసం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆడే గజేందర్ ఆడే రమేష్ గారిని శాలువాతో సన్మానించి, వారి సేవలను ప్రశంసిస్తూ శుభాకాంక్షలు తెలిపారు ఆయన వెంట నాయకులు ఉన్నారు

# ఇబ్రహీంపట్నం ఎస్సై నవీన్ కుమార్ ని కలిసిన అమృత్ తెలంగాణ విలేకరులు



ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ మార్చి 31 ఇబ్రహీంపట్నం మండలం ఎస్సై నవీన్ కుమార్ ని ఈరోజు మధ్యాహ్నం మర్యాదపూర్వకంగా కలిసిన జగిత్యాల జిల్లా స్టాఫ్ రిపోర్టర్ తేలుకంటి గంగాధర్, మండల రిపోర్టర్ బురం నారాయణ, డివిజన్ రిపోర్టర్ అమ్ముల ప్రవీణ్

# ఆశా కార్యకర్తల డిమాండ్లను నెరవేర్చాలి

తుంగతుర్తి.ఆశా కార్యకర్తలు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉచిత వైద్యం, నెలకు 18 వేల జీతం ప్రభుత్వం ప్రకటించాలని జిల్లా నాయకురాలు జయమ్మ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టి మాట్లాడారు. ఈ మేరకు గడిచిన రెండు సంవత్సరాలుగా ఆశా కార్యకర్తలు జీతాలు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ, నిరసనలు చేపట్టినప్పటికీ నేటి వరకు కూడా ప్రభుత్వం సమస్యను పరిష్కరించకపోవడం దారుణమని అన్నారు.

# బిజెపి బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరికలు.

## పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి. విఠల్



మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిజెపి బీఆర్ఎస్ పార్టీ నాయకులు



నిర్మల్ జిల్లా లోకేశ్వరం మార్చ్ 31అమృత్ తెలంగాణ లోకేశ్వరం మండలంలోని పొటపెల్లి గ్రామ సర్పంచ్ బోర్రోళ్ల చరణ్, మాజీ సర్పంచ్ లక్ష్మణ్,గోస్కుల ధర్మపురి,సాయిరాం,ఆటోలి భోజన లింగయ్య, గంగయ్య, అంక మారుతి, నరసయ్య, రమేష్, చిన్న సాయన్న,మహేష్,బోరి గశీ రవి మరియు వారి అనుచర బృందం మన ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోలి అమలు పరుస్తున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులమై మేమంతా కలిసి బిజెపి పార్టీ ని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని అన్నారు. మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మన తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొమ్మ మహేష్, కుమార్ గౌడ్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు పెద్దలు బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి, మరియు నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్, ఆధ్వర్యంలోలి కాంగ్రెస్ పార్టీ అమలుపరుస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుపేద కుటుంబానికి 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు, మహిళా సోదరీమణులకు ఉచిత బస్సు ప్రయాణం, ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు వాటి యొక్క పనులుపూర్తి అవ్వటం పనులు పూర్తయిన వెంటనే త్వర త్వరగా డబ్బులులబ్ధిదారులు ఖాతాలో పడుతున్నవి అని అన్నారు. ఈ కార్యక్రమం లో రాజురా సర్పంచ్ ముత్తా గౌడ్, మన్మథ్ సర్పంచ్ లలిత భోజన్న, మాజీ జిల్లా వైస్ చైర్మన్ రాజన్న,మాజీ సర్పంచ్ శేఖర్ రెడ్డి,ఉప సర్పంచ్ గీతాభవానిసాయిప్రసాద్, వార్డు సభ్యులు సంగేమ్ సాయన్న, సీనియర్ నాయకులు గంగయ్య,పిట్ట రాములు,పోశెట్టి, మౌలాఖాన్, సాయిలు, కిష్టయ్య మరియు మండల సీనియర్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# మంత్రి కోమటి రెడ్డినీ కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్



జగిత్యాల అమృత్ తెలంగాణ మార్చి 31: రోడ్డు భవనాల శాఖ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డినీ ఆయన కార్యాలయం లో కలిసి జగిత్యాల నియోజకవర్గం లో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,జగిత్యాల నియోజకవర్గం లో,అనేక,వంతెనలు,చెడిపోయినాయి. అదేవిధంగా రామాజీపేట, రాయికల్, పెంబట్ల బ్రిడ్జ్ ల పని పూర్తి అయినా గాని వాటి అప్రోచ్ రోడ్డు పూర్తి కాలేదు అని. పలు చోట్ల రోడ్లు రెన్యూవల్ చేయాల్సిన అవసరం ఉందనీ,నూతన రోడ్లు కూడా మంజూరు ఇప్పించాలని సారంగాపూర్ పోతారం,జగిత్యాల పోతారం, అంతర్గం నూతన రోడ్లు కావాలని నూతనంగా కొన్ని బ్రిడ్జ్‌లు గోవిందపల్లి బ్రిడ్జ్, నర్సింగ పూర్ బ్రిడ్జ్, పెరకపల్లి బ్రిడ్జ్, లో లెవెల్ బ్రిడ్జి లు రాయికల్ సారంగాపూర్ మండలంలో బ్రిడ్జి లు ఉన్నాయి,కొత్త వాటికి టెండర్ పిలవాల్సిందిగా వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి గారు ఇంజనీర్ ఇన్ చీఫ్ మోహన్ నాయక్ ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా మంత్రి జగిత్యాల నియోజకవర్గ ప్రజల పక్షాన హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

# మామడ మండల కేంద్రంలో 16వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్షలు.





భీమ్ దీక్షలో పాల్గొన్న బౌద్ధులు

నిర్మల్ మార్చ్ 31 ( అమృత్ తెలంగాణ ) నిర్మల్ జిల్లా లోని మామడ మండల కేంద్రంలో నిర్మల్ బుద్ధ విహార్ కమిటీ ఆధ్వర్యంలో 16 వ రోజు కొనసాగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష లు. ముందుగా గౌతమ బుద్ధుడు చిత్రపటానికి, అంబేద్కర్ విగ్రహానికి, చిత్రపటానికి జ్యోతి ప్రజ్వలన చేసి పూలమాలలు వేసి పంచశీల ప్రార్థన చేశారు. అంబేద్కర్ భీమ్ దీక్ష జ్ఞాన దీక్ష లను స్వీకరించారు. తెల్లని డ్రెస్సులు నీలి కండువాలు ధరించారు మహానీయుడు మాన్యశ్రీ కాన్షిరాం జయంతి రోజు ప్రారంభమైన ఈ దీక్ష లు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వరకు కొనసాగనున్నాయి. ఇంకా ఎవరైన దీక్ష స్వీకరించ దలిచిన వారు మధ్యలో ఎప్పుడైన స్వీకరించ వచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుంటోల్ల వెంకటస్వామి, భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు కొంతం మురలీధర్, అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు బత్తుల రంజిత్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఈరోల పురుషోత్తం, మామడ మండల గౌరవ అధ్యక్షులు చిలుక సుధాకర్, అధ్యక్షులు దేవుళ్ళ మధు, ఉపాధ్యక్షులు కప్ప కంటి సురేష్ , ప్రధాన కార్యదర్శి అలుగునూరి నరేందర్, సలహాదారు లు తలారి రాజేశ్వర్, తలారి బండెన్న, సింగరి జగదీశ్వర్, లు తదితరులు పాల్గొన్నారు. అనంతరం రావుల గంగన్న గ్రంథ పఠనం చేశారు . స్వీట్లు, పండ్లు, అటుకులు పంపిణీ చేశారు . వందన సమర్పణతో ముగించారు.

# మహాలక్ష్మి పథకం విజయోత్సవం, మహిళా ప్రయాణికులకు సన్మానం.




కోరుట్ల అమృత్ తెలంగాణ మార్చి 31:జగిత్యాల జిల్లా కోరుట్ల బస్టాండ్‌లో ఈ రోజు అనగా మంగళవారం డిపో మేనేజర్ మనోహర్ ఆధ్వర్యంలో మహాలక్ష్మి పథకం విజయోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. మార్చి 29, 2026 నాటికి ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదై, సుమారు రూ. 10,000 కోట్ల ప్రయాణ చార్జీలను మహిళలు ఆదా చేసుకున్న సందర్భంగా రాష్ట్ర మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ రవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ తిరుమల వసంత–గంగాధర్ హాజరయ్యారు. విచ్చేసిన అతిథులను డిపో మేనేజర్ మనోహర్ ఫ్రూట్ బొకేలు, శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు మహాలక్ష్మి పథకం ప్రాధాన్యతను వివరించి, మహిళల సాధికారతలో ఇది కీలక పాత్ర పోషిస్తున్నదని పేర్కొన్నారు. అలాగే రెగ్యులర్‌గా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులను శాలువాలతో సన్మానించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా ప్రయాణికులు, ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వరుణుడి కోపానికి .. నేలకొరిగిన మొక్కజొన్న..

## అకాల వర్షానికి మండల రైతులకు తీవ్ర నష్టం.........





అకాల వర్షానికి నేలకొరిగిన జొన్న మొక్కజొన్న పంటలు

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి మార్చ్ 31అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలంలోని నర్సాపూర్ కుస్లీ తిమ్మాపూర్ గ్రామలలో సోమవారం అర్ధరాత్రి ఈదుడు గాలులతో కూడిన అకాల వర్షం రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి. మండలంలోని రైతులు

తమా పొలంలో ఎంతో కష్టపడి మొక్కజొన్న సాగు చేయగా కోతకు సిద్ధంగా ఉన్న తరుణంలో కళ్ళముందే పంట నేలకొరగడంతో రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. అప్పులు తెచ్చి పెట్టుబడి పెడితే, కనీసం అసలు కూడా వచ్చేలా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి పంట నష్టం అంచనావేసి, తమకు ఆదుకోవాలని బాధిత రైతులు వేడుకుంటున్నారు.

# బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, కేంద్రంగా అభివృద్ధి చేస్తాం

## గోదావరి పుష్కరాలకు పటిష్ట ఏర్పాట్లు:

## ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి:

## రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు.





నిర్మల్ జిల్లా బాసర మార్చ్ 31అమృత్ తెలంగాణ బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక ఆహ్లాదక కేంద్రాలుగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. ఏప్రిల్ 6న బాసర ఆలయానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి రానున్నందున, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి ఆయన సమీక్షించారు.

ముందుగా పలు నిర్మాణాలు చేపట్టబోయే ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో పలు నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేసే ప్రాంతాలను చూశారు. పనుల ప్రారంభోత్సవాల ఏర్పాటుకు సంబంధించి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని ఆయన అన్నారు. అనంతరం ఆలయంలో ముఖ్యమంత్రి నిర్వహించు పూజలకు సంబంధించి వివరాలను చర్చించారు.

ఆ తర్వాత దేవాలయ కార్యనిర్వహణ అధికారి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి పకడ్బందీగా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. బాసర ఆలయానికి దేశవ్యాప్తంగా ఎంతో చారిత్రాత్మక ప్రశస్తి ఉందని, ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. ముఖ్యమంత్రి బాసర పర్యటన సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని, పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేస్తారని వివరించారు. బాసర క్షేత్రాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. ఆలయానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలగకుండా సకల వసతులను కల్పిస్తామని పేర్కొన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని అన్నారు.

రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో పటిష్ట ఏర్పాట్లు చేయాలని తెలిపారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని పుష్కర ఘాట్ మరమ్మత్తు, నూతన పుష్కర ఘాట్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఇప్పటి నుంచే అవసరమైన మౌలిక సదుపాయాల నిర్మాణ పనులను ప్రారంభించాలని అన్నారు. జిల్లాలో పుష్కరాల నిర్వహణకు సంబంధించి వివరాలన్నింటినీ ఎప్పటికప్పుడు స్వయంగా సమీక్షిస్తానని వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని అన్నారు. ఆయా శాఖలకు సంబంధించి అధికారులు నిర్వర్తించాల్సిన బాధ్యతలపై సంబంధిత ఆదేశాలు జారీ చేస్తామని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేయడానికి అవసరమైన చర్యలు చేపడతామని తెలిపారు. అలాగే రానున్న గోదావరి పుష్కరాలకు సంబంధించి బాసరలో అవసరమైన ఏర్పాట్లు చేస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, వివిధ విభాగాల ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం సహాయనిది చెక్కు పంపిణీ



సీఎం సాయనిది చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి

నిర్మల్ జిల్లా తానూర్ మార్చ్ 31అమృత్ తెలంగాణ తానూర్ మండలం ఝరి బి గ్రామానికి చెందిన జెల్లెవార్ లక్ష్మీ కాంత, కు సుమారు 22500 ముధోల్ మండల కేంద్రంలోని ఇక్బాల్ బేగం 25000 జఖీరా బేగం 22000 రూపాయలు. చెక్కును మంజూరు చేసి ఇచ్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు,కు ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి విట్టల్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముధోల్. అఫ్రోజ్ ఖాన్ , సీనియర్ నాయకులు. మక్దూం , సర్పంచ్ లు మారుతీ, దేవందర్,మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మేకల దేవదాస్ ఝరి, దొంతుల రమేష్, బన్సోడే విట్టల్, బన్సోడే గౌతం , గైక్వాడ్ సాయినాథ్ ఝరి బి తది తరులు ఉన్నారు

# అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలి

## జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య





అమృత్ తెలంగాణ మంచిర్యాల జిల్లా న్యూస్ మార్చి 31, 2026:ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికా కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్య అన్నారు. మంగళవారం జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ నస్పూర్ పరిధిలోని తాళ్లపల్లి, సింగాపూర్, గుత్తేదారుపల్లి ప్రాంతాలలో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అన్వేష్ తో కలిసి పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ, అభివృద్ధి పనుల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో చేపడుతున్న బయో మైనింగ్ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించాలని, ఆండాళమ్మ కాలనీ డంపింగ్ యార్డులో బయో మైనింగ్ పనులు పూర్తి అయ్యాయని, ఈ ప్రాంతంలో త్వరగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. తాళ్లపల్లి, సింగాపూర్ రిహాబిలిటేషన్, రీ సెటిల్మెంట్ కాలనీలో సందర్శించి పారిశుద్ధ్య పరిస్థితులు, మురుగు కాలువ వ్యవస్థ నిర్వహణ పరిశీలించి క్రమం తప్పకుండా శుభ్రత చర్యలు చేపట్టాలని, డివిజన్ పూర్తి పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకున్నారు. రుణాల మంజూరు విషయంలో తలెత్తిన ఇబ్బందులు, పారిశుద్ధ్య సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో తక్షణమే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు క్షేత్రస్థాయిలో పని చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందేలా పర్యవేక్షించాలని తెలిపారు. అనంతరం నెన్నెల మండలంలోని గ్రామపంచాయతీలలో పర్యటించి ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం అమలుతీరును పరిశీలించారు. చెత్త సేకరణ, అంతర్గత రహదారుల శుభ్రత, మురుగు కాలువల నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా క్రమం తప్పకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి లబ్ధిదారులు నిబంధనల ప్రకారం నిర్ణీత విస్తీర్ణంలో ఇండ్లు నిర్మించుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని తెలిపారు. లబ్ధిదారులతో మాట్లాడగా బిల్లుల మంజూరులో ఆలస్యం జరుగుతుందని అదనపు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న రేషన్ కార్డులు, గృహ జ్యోతి ఇతర సంక్షేమ పథకాల అమలు వివరాలను తెలుసుకొని పథకాల నిర్వహణలో తలెత్తిన సమస్యల పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 24వ డివిజన్ కార్పొరేటర్, నెన్నెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి హై, మండల పంచాయతీ అధికారి శ్రీనివాస్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి

భువనగిరి.అమృత్ తెలంగాణ: ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామ, వార్డు సభలను పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి తెలిపారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు చదివి వినిపించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ ఆదేశాలను తప్పనిసరిగా పాటిస్తూ, జిల్లాలోని అన్ని గ్రామాల్లో ప్రజాప్రతినిధులను, ప్రజలను భాగస్వామ్యం చేయడం జరుగుతుందని అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం నిరుపేదల సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలతో పాటుగా కొత్తగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం, ఇంటర్ వరకు మధ్యాహ్న భోజన పథకం, పాఠశాల విద్యార్థులకు అల్పాహారం పథకం వంటి వాటి గురించి గ్రామ సభల్లో ప్రస్తావించాడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు భాస్కర్ రావు, వెంకా రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి,మున్సిపల్ కమీషనర్ లు, పాల్గొన్నారు.

# మున్సిపల్ బడ్జెట్ సమావేశం

### మౌలిక వసతుల ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి. మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి.....




నిర్మల్ జిల్లా మార్చ్ 31 అమృత్ తెలంగాణ నిర్మల్ పురపాలక సంఘం సమావేశ మందిరంలో నేడు వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. పురపాలక సంఘానికి వచ్చే ఆదాయం , పట్టణలో మున్సిపల్ శాఖ నిర్వహించే ఖర్చులపై చర్చ జరిపారు. 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై చర్చలు జరిపారు. పట్టణ అభివృద్ధి, మౌలిక వసతులు, శానిటేషన్, పారిశుద్యం, డ్రైనేజి, రహదారుల నిర్మాణం, తాగునీటి సరఫరా వంటి అంశాలపై ప్రధానంగా చర్చించారు.




మున్సిపల్ బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పల గణేష్ చక్రవర్తి

# విద్యుత్ షాక్ తలిగి ఆవు మృతి




అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ రూరల్ న్యూస్ అదిలాబాద్ జిల్లా అదిలాబాద్ గ్రామీణం మండలంలోని చాందటి గ్రామం చెందిన రైతు చిందం చిన్న దేవన్న కు చెందిన ఆవు, నిన్న రాత్రి కురిసిన గాలివానకు విద్యుత్తు తీగలు తెగిపడి, చాందా.టి గ్రామంలో ఆవు మరణించడం జరిగింది. దీని విలువ సుమారుగా 60 నుంచి 70 వేలు ఉండవచ్చని అంచనా.. గ్రామస్తులు తెలిపారు.

# రుహాని టాలెంట్ గుర్తించాల్సిందే..!




చి.ల.సౌ సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన భామ రుహాని శర్మ. ఆ సినిమాలో స్ట్రాంగ్ ఉమెన్ గా రుహాని నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఒక్క మూవీతోనే యూత్ లో రుహానికి మంచి ఫాలోయింగ్ ఏర్పడింది. ఇక ఆ తర్వాత రుహాని హిట్ సినిమాలో కూడ నటించింది. శైలేశ్ డైరక్షన్ లో విశ్వక్ సేన్ హీరోగా వచ్చిన హిట్ మూవీ కూడా అమ్మడి ఖాతాలో మరో హిట్ పడేలా చేసింది. ఆ తర్వాత డర్టీ హరి నూటొక్క జిల్లాల అందగాడు సినిమాల్లో కూడా నటించింది ఈ భామ. ఇక్కడే కాకుండా బాలీవుడ్ లో మ్యూజిక్ వీడియోలో కూడా రుహాని అదరగొట్టేసింది. ప్రస్తుతం ఆగ్రా మీట్ క్యూట్ సినిమాల్లో నటిస్తున్న రుహాని శర్మ గ్లామర్ షో చేయడంలో మాత్రం వెనకడుగు వెయట్లేదు. అమ్మడు చేస్తున్న ఈ షోకి రోజు రోజుకి తన ఫాలోవర్స్ పెరుగుతూ వస్తున్నారు. స్కిన్ షోలో నావెల్టీని జోడీస్తూ రుహాని చేస్తున్న ఫోటో షూట్ కి ప్రత్యేక ఆకర్షణ అవుతున్నారు నెటిజెన్లు. అంతేకాదు లేటెస్ట్ గా ఓ సాంగ్ కి డ్యాన్స్ చేస్తూ వీడియో చేసింది అమ్మడు. ఆ వీడియోని తన ఇన్ స్టా రీల్స్ లో షేర్ చేసింది. ఛాన్స్ దొరికితే ఎలాగోలా ప్రేక్షకులను మెప్పించాలని చూస్తున్న రుహాని శర్మ ప్రయత్నాలు వర్క్ అవుట్ అవుతున్నాయని చెప్పొచ్చు. అందం అభినయం రెండు కలగలిపి ఉన్న రుహానికి ఇంకా ఆశించిన స్థాయిలో గుర్తింపు రాలేదని చెప్పొచ్చు. తనకి ఇచ్చిన పాత్రలో మెప్పిస్తూ వస్తున్న రుహాని శర్మ స్టార్ సినిమా ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. లేటెస్ట్ ఇన్ స్టా రీల్స్ తో సోషల్ మీడియాలో వైరల్ గా మారిన రుహాని శర్మ.

# హీరోయిన్ ని ఆకాశానికి ఎత్తేసిన కేడీ!



అందమైన హీరోయిన్లు కనిపించేసరికి కొంత మంది హీరోలు మెలికలు తిరిగిపోవడం సహజమే. సహ నటులేన కాబట్టి ఆన్ సె ట్స్ లో వాళ్లతో ఉన్న ర్యాపో కారణంగా చనువుగానూ స్పందిస్తుంటారు. ఇంకా ఎక్కువ సినిమాలకు కలిసి పనిచేస్తే మంచి స్నేహితులు అయిపోతుంటారు. నాగార్జున.. బాలయ్య... చిరంజీవి లాంటి వారు హీరోయిన్ల అందాన్ని ఉద్దేశించి సరదాగా వ్యాఖ్యానిస్తుంటారు. అయితే ఈ తరం హీరోల్లో ఆ క్వాలిటీ చాలా రేర్ గా నే కనిపిస్తుంది. బన్నీ...రానా..చరణ్ లాంటి వారు మినహా చాలా మంది హీరోయిన్ల గురించి మాట్లాడటం రెండు ముక్కల్లో తేల్చేస్తారు. తాజాగా యంగ్ హీరో అడవి శేషు మాత్రం సహనటి మీనాక్షి చౌదరి గురించి ఏకంగా స్టేజ్ పై చాలా సేపు మాట్లాడి ఫోకస్ అయ్యాడు. ఇద్దరు జంటగా హిట్ ది సెకెండ్ కేస్ లో నటిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా ప్రచారంలో భాగంగా శేష్...మీనాక్షి చౌదరిపై స్పెషల్ ఫోకస్ పెట్టినట్లు హైలైట్ అవుతోంది. బాంబే అమ్మాయిలా హాయ్ నమస్కారం.. వన్ ..టూ .. త్రీ చెప్పేసి కార్వాన్ ఎ క్కేసి వెళ్లిపోతుందనుకున్నా. కానీ తను నమస్కారం చెప్పడంతో పాటు చాలా వరకూ చక్కగా తెలుగులో మాట్లాడింది. అందుకోసం భాష కొంచెం నేర్చుకుంది. టీజర్ రిలీజ్ కే ఇలా కష్టపడిదంటే సినిమా కోసం ఇంకెంత కష్టపడుతుందో చెప్పాల్సిన పనిలేదు' అన్నారు. శేషు ఇలా స్పందించడం కొత్తేం కాదు. గతంలో. శోభిత ధూళిపాళ విషయంలోనూ ఇలాగే స్పందించాడు. 'గుఢచారి' సినిమాతో శోభిత తెలుగు తెరకు పరిచయమైంది. అందులో హీరోగా శేషు అడవి నటించాడు. ఆ సినిమా ప్రచార కార్యక్రమాల్లోనూ శోభిత గురించి ఇలా ఎంతో ఎగ్జైట్ మెంట్ తో స్పందించాడు. నిన్నటి సన్నివేశం నాటి సన్నివేశాన్ని గుర్తి చేసిందంటూ ఫిలిం సర్కిల్స్ లో చర్చకొచ్చింది. కొత్త హీరోయిన్లను ఇలా ప్రోత్సహించడం మంచిదే. వాళ్లకీ ఒఉుకు..బెఉుకు ఉంటే తొలగిపోతుంది. ఫ్రీగా మూవ్ అవ్వగలరు. అసలే రాష్ట్రం కాని రాష్ట్రం..భాష రాని భాషతో నెట్టుకురావాలంటే ఈ మాత్రం సహకారం తప్పనిసరే. అలాగే మీనాక్షికి తెలుగు కొత్తేం కాదు అన్నది గ్రహించాలి సుమీ. 'ఇచట వాహనములు నిలుపురాదు' సినిమా చేసింది. అటుపై మాస్ రాజా రవితేజతో కలిసి 'ఖిలాడీ'లోనూ నటించింది.

# చిరు- కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి



చిరు కమల్ లానే పవన్ బ్యాలెన్స్ చేయాలి

సినిమా తారలు రాజకీయాల్లోకి రావడం సహజం. కానీ రాజకీయాల్లో నెగ్గడం అంత సులువైన విషయం కాదు. అలాంటి అనుభవాలు మెగాస్టార్ చిరంజీవి.. పవర్ స్టార్ పవన్ కల్యాణ్... విశ్వనటుడు కమల్ హాసన్.. విజయ్ కాంత్ లాంటి ఎందరో స్టార్లు చవి చూశారు. సూపర్ స్టార్ రజనీకాంత్ రాజకీయ ఆరంగేట్రం గురించి ఆలోచించి బ్యాక్ స్టెప్ తీసుకోవడం దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైంది. అయితే చిరంజీవి తిరిగి 'ఖైదీ నంబర్ 150'తో టాలీవుడ్ లో కంబ్యాక్ అయిన తీరు సంచలనమైంది. ప్రజారాజ్యం పార్టీని స్థాపించిన చిరు ఆ తర్వాత పార్టీని రూపు మాపి.. కాంగ్రెస్ లో చేరారు. తర్వాత కాలక్రమంలో ఇక రాజకీయాలతో సంబంధం లేకుండా ఇప్పుడు పూర్తిగా సినిమాలకే అంకితమయ్యారు. వరుసగా సినిమాల్లో నటిస్తూ బ్లాక్ బస్టర్లతో అభిమానులను అలరిస్తున్నారు. రాజకీయాల నుంచి సినిమాల్లోకి ఇది గ్రేట్ కంబ్యాక్ అని చెప్పాలి. ఇక విశ్వనటుడు కమల్ హాసన్ సైతం రాజకీయాల్లోకి వెళ్లి వెనక్కి వచ్చారు. ఆయన 'మక్కల్ నీది మయ్యమ్' అనే రాజకీయ పార్టీని స్థాపించినా తమిళనాడు ఎన్నికల్లో ఆశించిన విజయాన్ని దక్కించుకోలేదు. ప్రస్తుతం అతడు పూర్తిగా సినిమాలపైనే దృష్టి సారిస్తున్నారు. మరోవైపు బిగ్ బాస్ రియాలిటీ షో హోస్ట్ గాను బుల్లితెర అభిమానులను అలరిస్తున్నారు. ఇక కొన్ని వరుస డిజాస్టర్ల తర్వాత 'విక్రమ్' సినిమాతో సంచలన విజయం అందుకుని అతడు కంబ్యాక్ అయిన తీరు ఆసక్తిని కలిగించింది. కమల్ ఇక సినిమాలు చేస్తారా లేదా? అని బెంగ పట్టుకున్న వేళ అభిమానులకు విక్రమ్ రూపంలో గొప్ప ఊరట లభించింది. కమల్ తనదైన విలక్షణమైన ఆహార్యంతో మరోసారి దుమ్ము దులిపాడు.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# ఇలా కూడా మెంటల్ ఎక్కించేస్తున్న బ్యూటీ..!



ఆల్రెడీ కోలీవుడ్ లో సినిమాలతో పాటుగా వివాదాల్లో కూడా నిలిచిన అందాల భామ నివేదా పేతురాజ్ తెలుగులో వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చ్జేసిన మెంటల్ మదిలో సినిమాతో ఎంట్రీ ఇచ్చింది. ఆ సినిమా హిట్ అవడం వల్ల ఆ డైరక్టర్ తీసిన బ్రోచేవారెవరురా సినిమాలో కూడా ఆమెని రిపీట్ చేశాడు. ఇక అప్పటినుంచి తెలుగులో వరుస సినిమాలు చేస్తూ వస్తుంది నివేదా పేతురాజ్. తెలుగుతో పాటుగా తమిళ సినిమాల్లో కూడా దూసుకెళ్తున్న నివేదా పేతురాజ్ కేవలం సినిమాలే కాదు సోషల్ మీడియా ఫోటోస్ తో కూడా తన ఫాలోవర్స్ ని అలరిస్తుంది.అంతేకాదు అమ్మడికి రేసింగ్ అంటే చాలా ఇష్టం. అందులో కూడా ఆమె నైపుణ్యత సాధించాలని చూస్తుంది. అప్పుడప్పుడు రేస్ క్లబ్ లో కార్ రేస్ చేస్తున్న వీడియోలని షేర్ చేస్తుంది నివేదా పేతురాజ్. అయితే రేసర్ గా ఉండాలంటే ఫిట్ నెస్ కంపల్సరీ అందుకే అమ్మడు సినిమాలు లేని టైం లో ఎక్కువ శాతం జిమ్ లోనే గడిపేస్తుంది. లేటెస్ట్ గా జిమ్ చేస్తున్న వీడియోని షేర్ చేసింది నివేదా పేతురాజ్. పర్ఫెక్ట్ బాడీ షేప్ కోసం నివేదా పేతురాజ్ బాగానే కష్టపడుతుందని చెప్పొచ్చు. నివేదా చేస్తున్న ఈ జిమ్ వర్క్ అవుట్స్ వీడియో తన సోషల్ మీడియాలో పోస్ట్ చేసింది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309, ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com